## సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు తగదు


తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు

**రసూల్‌పురా:** కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం కాకుండా రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం శోచనీయమని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్. శ్రీనివాస్ అన్నారు. రాజీవ్ విగ్రహం ఏర్పాటుకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గ అన్నానగర్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బోర్డు మాజీ సభ్యురాలు అనితా ప్రభాకర్ పలువురు ఉద్యమకారులతో కలిసి ఆయన మంగళవారం పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు కనకయ్య, షరీఫ్, ప్రకాశ్, సాయికిరణ్, నాలుగో వార్డు నాయకులు పనస సంతోష్, మార్కెట్ మాజీ డైరెక్టర్ దేవులపల్లి శ్రీనివాస్, నాయకులు శ్యాంరెడ్డి, కుమార గౌడ్, ప్రవీణ్, మహేశ్, పొన్నాల బాబు, అజ్జుభాయ్, ఫస్సీ, జోడి బ్రదర్స్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**నివేదిత ఆధ్వర్యంలో...**

బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత సాయన్న అన్నానగర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో దాసరి కర్ణకుమార్, గజ్జెల గోపాల్, విష్ణు, దర్శన్, రాకేశ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం


మాట్లాడుతున్న సీఈవో మధుకర్ నాయక్


కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**రసూల్‌పురా:** పరిసరాల శుభ్రతకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని బోర్డు సీఈవో మధుకర్ నాయక్ అన్నారు. 'స్వచ్ఛతా హీ సేవా–2024' లో భాగంగా కంటోన్మెంట్ వర్క్‌షాపులో పారిశుద్ధ కార్మికుల కోసం బొల్లారం కంటోన్మెంట్ జనరల్ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో ఈ యేడాది మొదటి స్థానం సాధించేలా కృషి చేయాలని కోరారు. సుమారు 400 కార్మికులకు సాధారణ, దంత, కంటి, డయాబెటిక్, బీపీ, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ సీఈవో పల్లవివిజయ్ వంశీ, బోర్డు మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ , బోర్డు హెల్త్ సూపరిటెండెంట్ ఎం. దేవేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేందర్, వైద్యులు, పారా మెడికల్ బృందం, ల్యాబ్ టెక్నిషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు


మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్పొరేటర్


ఇందిరానగర్‌లో ..


స్వీట్లు పంపిణీ చేస్తున్న వెల్లాల రామ్మోహన్

**సనత్‌నగర్:** బీజేపీ నేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నేత వెల్లాల రామ్మోహన్ ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లో నేతలు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే పలువురు నరేంద్రమోదీ మాస్కులు ధరించి ఆయనపై అభిమానాన్ని చాటుకున్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రెజిమెంటల్‌బజార్‌లో..**

**రాంగోపాల్‌పేట్:** బీజేపీ ఓబీసీ మహంకాళి జిల్లా నగర కమిటీ సభ్యులు సురేశ్, నరేందర్ ముదిరాజ్, బలరాం ముదిరాజ్, రాహుల్ ఆధ్వర్యంలో రెజిమెంటల్‌బజార్‌లో నిర్వహించారు. కార్పొరేటర్ కొంతం దీపిక హాజరై మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాహుల్, రాంచందర్‌రాజు, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నేతృత్వంలో..**

**చిలకలగూడ :** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవి ప్రసాద్ గౌడ్ నేతృత్వంలో సీతాఫల్‌మండి డివిజన్ ఇందిరానగర్‌లో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. గణనాథుడి మండపం వద్ద కేక్ కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూపాగౌడ్, నాయకులు దత్తు, ఉపేందర్, అజయ్, సత్యనారాయణ, కుమార్, సురేశ్, అమరావతి, బట్టల శ్రీను, హరిత, బాలి, సుబ్బారావు, యాదగిరి పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం


సీతాఫల్‌మండిలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు


**సనత్‌నగర్:** సనత్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కస్నూరి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కార్యక్రమంలో సీనియర్ నాయకులు దయానంద్, మూల రవీందర్, వెల్లాల రామ్మోహన్, సురేష్, సంతోష్, సుబ్బారావు, రాంప్రసాద్, చైతన్య పాల్గొన్నారు.


**బీజేపీ అధ్యక్షుడు హనుమంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో..**

**బౌద్ధనగర్:** బీజేపీ డివిజన్ అధ్యక్షుడు హనుమంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంజీవపురం చౌరస్తాలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ కంటిస్టెడ్ ఎమ్మెల్యే, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కన్నాబీరాం, నాగరాణి, రాజ్‌కుమార్, యాదక్క, మమత, ఆవుల శ్రీనివాస్, దేవుడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో..**

**చిలకలగూడ :** బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రాజేశ్వరరావు నేతృత్వంలో సీతాఫల్‌మండిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు నిర్వహించి బర్త్‌డే కేక్ కట్ చేశారు. నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, భాస్కర్, కన్నాభిరామ్, గిరి, సురేశ్, ప్రసాద్, దేవుడు కుమార్ పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు


సనత్‌నగర్‌లో విమోచన దినోత్సవంలో బీజేపీ నేతలు


వినాయకుడి వద్ద ఏసీపీ వెంకటరమణ,ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి


సనత్‌నగర్‌లో శోభాయాత్రలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్

# గంగమ్మ ఒడికి గణనాథుడు..

### శోభాయాత్రగా తీసుకెళ్లి చెరువుల్లో నిమజ్జనం

11 రోజుల పాటు విశేష పూజలందుకున్న వినాయకుడు మంగళవారం గంగమ్మ ఒడికి చేరాడు. మేళతాళాలు, డప్పు చప్పుళ్లు, యువత కేరింతలు నడుమ గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాల హోరు మధ్య ప్రత్యేకంగా అలకరించిన వాహనాలపై గణనాథులను శోభాయాత్రగా తీసుకెళ్లి చెరువులు, హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. కాగా నిమజ్జన వైపు దారుల వెంట అడుగడుగునా స్వాగత వేదికలు ఏర్పాటుచేశారు. పలువురు రాజకీయ ప్రముఖులు విచ్చేసి గణనాథులను దర్శించుకున్నారు.అలాగే పలుచోట్ల భక్తుల సౌకర్యార్థం అన్నదానంతో పాటు తాగునీటి వసతి కల్పించారు.

–సికింద్రాబాద్, సనత్‌నగర్ జోన్ల బృందం


గణపతికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్


శోభాయాత్రలో కార్పొరేటర్ కొంతం దీపిక


చిలకలగూడలో శోభాయాత్ర..




మోడల్‌కాలనీ వినాయకుడి శోభాయాత్ర..


రవీంద్రనగర్‌కాలనీలో అన్నదానం..


లాలాపేట చంద్రబాబునగర్ నుంచి నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు


ఎర్రగడ్డ శాంతి సంఘం స్వాగత వేదిక



రాణిగంజ్‌లో భక్తులకు ప్రసాదాల పంపిణీ ..


మాణికేశ్వర్‌నగర్‌లో ..


ఊరేగింపుగా వెళ్తున్న గణనాథులు


ఆర్పీ రోడ్డు నుంచి తరలిన గణనాథుడు








చిలకలగూడ ప్రధాన రహదారిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

## రాజ్ నేతా సమ్మేళనంలో రాష్ట్ర నాయకులు

**లాలాపేట:** బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రాజస్థాన్‌లో జరిగిన రాజ్ నేతా సమ్మేళనంలో హైదరాబాద్ మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర నాయకులు బండ కార్తీకరెడ్డి, నాయకుడు బండ చంద్రారెడ్డి పాల్గొన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో బ్రహ్మకుమారీస్ చేస్తున్న సేవలను కార్తీకరెడ్డి ప్రశంసించారు.

## ఓయూలో ఎన్ఎస్‌యూఐ నాయకులపై దాడి

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఓయూలో ఏబీవీపీ నాయకులు ఎన్ఎస్‌యూఐ నాయకులపై మంగళవారం సాయంత్రం దాడి చేశారు. ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఎన్ఎస్‌యూఐ నాయకులు ఏర్పాటు చేసిన ప్రజాపాలన ఫ్లెక్సీని ఏబీవీపీ నాయకులు తొలగించి ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. దీంతో ఆగ్రహించిన ఎన్ఎస్‌యూఐ నాయకులు శ్రీకాంత్ యాదవ్, చందు, వికాస్ ఏబీవీపీ నాయకులను ప్రశ్నించగా గొడవ మొదలైంది. ఏబీవీపీ నాయకులు ఎన్ఎస్‌యూఐకి చెందిన శ్రీకాంత్ యాదవ్, చందు, వికాస్‌పై దాడి చేసి గాయపరిచారు. దీంతో బాధితులు ఓయూ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా దాడిని కాంగ్రెస్ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ప్రశాంతంగా ఉన్న ఓయూ లో దాడుల సంస్కృతి మంచిది కాదని ఆయన ఏబీవీపీ నాయకులను హెచ్చరించారు.

**దాడితో ఏబీవీపీకి సంబంధం లేదు**

ఓయూలో ఎన్ఎస్‌యూఐ నాయకులపై జరిగిన దాడితో ఏబీవీపీకి ఎలాంటి సంబంధం లేదని జీవన్ పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ఎదుట సాధారణ విద్యార్థులు ఫ్లెక్సీ కట్టి నృత్యాలు చేస్తుండగా ఎన్ఎస్‌యూఐ నాయకులు అడ్డుకోగా ఆగ్రహించిన సాధారణ విద్యార్థులు ఫ్లెక్సీలు చింపి సదరు విద్యార్థులపై దాడి చేశారని జీవన్ ఆరోపించారు.

## డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ కాంపిటీషన్‌లో ప్రతిభ


అవార్డు అందుకుంటున్న తనిష్క

**అడ్డగుట్ట:** భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ నిర్వహించిన డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ కాంపిటీషన్‌లో అడ్డగుట్టకు చెందిన పల్లప్ తనిష్క రెండో స్థానం సాధించింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో సోమవారం జరిగిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవానికి హాజరైన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల చేతుల మీదుగా తనిష్క అవార్డు అందుకున్నది.

## జాతీయ సమైక్యతలో రామానందతీర్థ పాత్ర కీలకం


బేగంపేట స్వామి రామానందతీర్థలో జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్సీ వాణీదేవి

**సనత్‌నగర్:** భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం విషయంలో స్వామి రామానందతీర్థ ఎంతో క్రియాశీలకంగా పనిచేశారని ఎమ్మెల్సీ వాణీదేవి అన్నారు. బేగంపేటలోని స్వామిరామానందతీర్థ మెమోరియల్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన జాతీయ సమైక్యత దినోత్సవంలో ఆమె పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామిరామానందతీర్థ, పీవీ నర్సింహారావుతో పాటు ఎందరో స్వాతంత్ర్యసమరయోధులు పోరాడి నిజాం నియంతృత్వ పాలన నుంచి హైదరాబాద్ సంస్థాన ప్రజలకు స్వేచ్ఛా వాయువులు అందించడంతో పాటు భారత్‌లో విలీనం చేసేలా కొనసాగించిన పోరాటం చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ ప్రభాకర్‌రావు, సురభి సోలార్ రెన్యువబుల్ ఎనర్జీ డైరెక్టర్ శేఖర్ మారం రాజు, స్వామి రామానందతీర్థ మోడల్ స్కూల్ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి


మంత్రి దామోదర రాజనర్సింహతో ఎమ్మెల్యే, ఎమ్మార్పీఎస్ నాయకులు

**చిలకలగూడ :** ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ, దళిత నాయకుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎస్సీ వర్గీకరణ కమిటీకో చైర్మన్, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మంగళవారం ఆయన కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు. వారి వెంట ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.

## సెలవురోజున పాఠశాల ఓపెన్!


తరగతి గదుల్లో విద్యార్థులు




**రసూల్‌పురా:** ప్రభుత్వం ఎన్ని నిబంధనలు అమలు చేస్తున్నా.. ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలకు మాత్రం అడ్డు అదుపు లేకుండా పోతోంది. తిరుమలగిరి మండల పరిధి బొల్లారంలోని మన్నవా ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన గౌతమి టెక్నో స్కూల్ యాజమాన్యం అవేమి పట్టనట్లు గణేశ్ నిమజ్జనం సందర్భంగా ప్రభుత్వం మంగళవారం సెలవు ప్రకటించింది.అయినప్పటికీ సదరు స్కూల్ యాజమాన్యం మాత్రం తరగతులు కొనసాగించింది. ఈ విషయమై స్థానికులు ఫిర్యాదు చేయగా పాఠశాలకు చేరుకున్న మీడియా ప్రతినిధులను గమనించిన ప్రిన్సిపాల్ సంధ్య విద్యార్థులను ఉపాధ్యాయులను ఇండ్లకు పంపించింది. ఈ విషయమై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా సమాధానం చెప్పకుండా వెళ్లిపోయింది.

## ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

**బౌద్ధనగర్:** ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ ఉమర్ ఖాన్ కోరారు. కొత్తగూడెంలో ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆటో క్యాబ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మూడో మహాసభల పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షమ బోర్డు ఏర్పాటు చేయాలని , ఏడాదికి రూ 12 వేల ప్రభుత్వం ఇవ్వాలనే డిమాండ్ల సాధనకు తలపెట్టిన మహాసభకు ఆటో కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు లతీపుద్దీన్, లక్ష్మణ్, ఆరిఫ్‌గౌస్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి ఘటనలో ఇద్దరిపై కేసు

**అడ్డగుట్ట:** వినాయకుడి ఊరేగింపులో వ్యక్తిపై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదైన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగుట్టలోని మొండిబండానగర్ నుంచి అడ్డగుట్ట కమ్యూనిటీహాల్ వైపు గణనాథుని ఊరేగింపు వస్తుంది. కమ్యూనిటీహాలు సమీపంలోని మలుపులో అడ్డుగా ఉన్న బైక్‌ను నిర్వాహకుడు రామ్‌చందర్ పక్కకు జరుపుతున్నాడు. సదరు వాహన యజమానులు షాను(19), అనీష(25) వచ్చి తమ అనుమతి లేకుండా ఎలా జరుపుతావని వాగ్వాదానికి దిగి రామ్‌చందర్‌పై దాడి చేశారు. దీంతో బాధితుడు మంగళవారం తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### 'అమరుల కుటుంబాలను గాలికి వదిలిన బీఆర్ఎస్'

**ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి**

**కాచిగూడ:** అమరవీరుల కుటుంబాలను గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆరోపించారు. తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఫిరాయింపులను ప్రోత్సహించడంతోపాటు డబ్బుతో రాజకీయాలు నడిపి ప్రస్తుతం అబద్ధాలతో కూడిన మాటలు బీఆర్ఎస్ నేతలు మాట్లాడడం విచారకరమన్నారు. కేసీఆర్ పాలనలో నీళ్లు, నిధులు, నియామకాలు ఆయన కుటుంబానికి, ఆంధ్రా కాంట్రాక్టర్లకు మాత్రమే చెందాయని ఆరోపించారు. ప్రఫుల్ రాంరెడ్డి, చంద్రన్న ప్రసాద్, చంద్రశేఖర్, కె.సాయిలు, వేణుగోపాల్ రావు, యాదగిరి, ఎ.యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## 34 లక్షల నీటి ప్యాకెట్ల సరఫరా

**జలమండలి ఈడీ మయాంక్ మిత్తల్**

**బంజారాహిల్స్:** గణేష్ నిమజ్జన శోభాయాత్రను పురస్కరించుకుని హైదరాబాద్‌లో 122 చోట్ల ఉచిత మంచినీటి శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జలమండలి ఈడీ మయాంక్ మిత్తల్ తెలిపారు. మంగళవారం ఆయన నిమజ్జనం జరిగే పీపుల్స్‌ప్లాజా, నెక్లెస్‌రోడ్డు, ఎన్టీఆర్‌మార్గ్, పంజగుట్ట, ఖైరతాబాద్, సోమాజీగూడ ప్రాంతాల్లో పర్యటించి మంచినీటి పంపిణీని పరిశీలించారు. అన్ని క్యాంపులలో మొత్తం 34 లక్షల మంచినీటి ప్యాకెట్లను సరఫరా చేశామని పేర్కొన్నారు. డివిజన్–6 పరిధిలో 10 శిబిరాలు ఏర్పాటు చేశామని, 5లక్షల నీటి ప్యాకెట్లను పంచి పెట్టామన్నారు. మంచినీటి నాణ్యతను కూడా పరీక్షించామని, పరిశుభ్రమైన నీటిని పంపిణీ చేశామని వెల్లడించారు. ఈ పర్యటనలో జలమండలి–6 జీఎం హరిశంకర్ కూడా పాల్గొన్నారు.